The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ { శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ర ఆషాఢ బ॥ ౬ శనివారము 23-7-32 { సంచిక ౨౩

రాజకీయ ఖైదీల యిబ్బందులు

(శ్రీయుత టి. ప్రకాశంపంతులుగారు)

నేను వేలూరు జెయిలునుండి యీ మధ్యనే విడుదల చేయఁబడినందున సి. తరగతి ఖైదీలగూర్చి కొద్దిగ చెప్పదలచితిని.

ఏ- తరగతి ఖైదీలవస్త్రములు, ఆహారముగూర్చి నేను ఏమియు ఫిర్యాదుచేయ నవసరములేదు. ఏ తరగతివారికి వారివస్త్రములనే ధరింపనిచ్చుచున్నారు. బి. తరగతివారికి ప్రత్యేకముగ పెద్దవస్త్రములనే యిచ్చుచున్నారు. గాని, కొందరు, ప్రాతవి యిదివరకెవరో తొడిగినవి ఒసంగుచున్నందున ఫిర్యాదుచేయుచున్నారు. కాని యిది త్వరలో సర్దుబాటు కావచ్చును. మేజిస్ట్రేటులు ఖైదీలకు తరగతులు నిర్ణయించునపుడు చాల అసందర్భములను చేసియున్నారు. ఏ- తరగతిలో నుండవలసినవారు సి. బి. తరగతులలో చేరియున్నారు. వారిలో చాలమంది మార్పునకు దరఖాస్తులు పెట్టుకొనరు. ప్రభుత్వమువారికి ఇతరవిధముగ తెలియదు. పురుషుల జెయిళ్లలోను స్త్రీలజెయిళ్లలోనుకూడ సి. తరగతివారికే చాల ఇబ్బందిగనున్నది. అందరు ఒకే నేరమునకు శిక్షింపఁబడినను ధనికులు పేదవారను వ్యత్యాసమునుబట్టి తరగతి భేదముచేయుట న్యాయముకాదు. ఇంకే కారణముబట్టిగూడ సి. తరగతివారికిని ఇతరులకును భోజనము బట్టలు పుస్తకములు మున్నగు విషయములందు భేదముచూపరాదు. సి. తరగతివారికి మజ్జిగలేక చాల అవస్థపడుచున్నారు. చాలమందికి నులిగడుపు విరోచనములగుచున్నవి. ఇంకేపదార్థమైన తగ్గించి మజ్జిగ యిచ్చుటకు మదరాసు ప్రభుత్వమువారికి అవకాశము గలదు. ఇదియొక పెద్దవ్యవహారముగ కోరుటలేదు. రాజకీయఖైదీలకు ఇండ్లలో అలవాటయిన భోజన పదార్థములు యిచ్చుటకు ప్రభుత్వమువారు ఉద్దేశించుచున్నట్లు జి. ఓ. లోగలదు. ఇంటిలో నుండునదంతయు వారు కోరుటలేదు. గాని, మజ్జిగయు తగినన్ని కూరగాయలు యిమ్మని కోరుచున్నారు.

స్త్రీల జెయిలులో యిరువురకు గర్భస్రావమయ్యెను. చాలమందికి యిప్పుడు నులిగడుపు విరేచనములతో బాధపడుచున్నారు. అన్ని జెయిళ్లలోను సి. తరగతివారికి యీ జబ్బు సామాన్యముగనున్నది. సర్ [illegible] గారు చెప్పినట్లుగ వీరు "యుద్ధములో పట్టుపడినబందీలు". వీరికి రాజకీయఖైదీలకు యిచ్చినటులు పెన్సిళ్లు పెన్నులు యివ్వకున్నను, జీవితమునకు అవసరమగు వస్తువులైన యివ్వవలసియుండును. ప్రభుత్వమువారు వెంటనే శ్రద్ధవహింతురని నమ్ముచున్నాను.

స్త్రీల యిబ్బందులు

స్త్రీలకు వేరేగ కొన్ని జెయిలుండగ, స్త్రీఖైదీలను సి. తరగతి వారిని కన్ననూరు, మధురజెయిళ్లకు పంపుచున్నట్లు తెలియుచున్నది. అచ్చోటులు అందరికి ఖాళీలేవు. నీరుచాలదు. స్త్రీఖైదీలు ఏమియిన ఏర్పాటులుచేసినను, ఆదేశమునందు వారు అనుభవము లేనివారగుటచే సర్దుకొనవలసియుండును. చిన్నకొరతలకే ఖైదీలను వెల్లూరునుండి చాలదూరము పంపుట క్రూరము. శ్రీమతి దుర్గాబాయిగారిని వేలూరు వచ్చినవెంటనే మధుర జెయిలునకు మార్చిరి. అచట వారి ఆరోగ్యము పూర్తిగ చెడినది. మూర్ఛవచ్చుచున్నది. శ్రీమతి లక్ష్మీదేవమ్మ (బళ్లారి) మధురజెయిలునకు శిక్షకై పంపఁబడెను. ఆమె దుష్టురాలని జెయిలు అధికారులనెదరు. అందుచే నామె మరింత చీకాకు పడుచున్నది. ఈ కారణములచే స్త్రీలపైనే అధికారుల ఆగ్రహమంతయు మరల్పబడెను. ఇతర విషయములెటులున్నను మానవసహజమగు ఔదార్యముగోరనైనను ఇట్టి ఏర్పాటులు త్వరలో సవరింపవలసియుండును. లేకున్న స్త్రీలు జెయిళ్లలోనే క్షీణించిపోయెదరు. (ఆంధ్రి)

అయిర్లండు దిగుమతి సుంకముల బిల్లు

అయిర్లండు సెనెటుసభలో రెండవసారి చదువబడి ఆమోదింపబడుట

డబ్లిను, జూలై 18:—

అయిర్లండునకు వచ్చునట్టి బ్రిటిషుసరకుల పైని సుంకములను వేయుటకు సిద్ధపరుపబడిన బిల్లు అయిర్లండు సెనెటుసభలో రెండవసారి చదువబడి ఏకగ్రీవముగా నామోదింపబడెను. మూడవ సారి గూడ నేడు రాత్రియే చదువవలెనను ఉపపాదనము వీగిపోయినది.

డివెలరాగారి ప్రసంగము

ఈబిల్లునుగూర్చి చర్చ జరిగినపుడు డివెలరాగారు జరిగిన పనినంతను వివరించిరి. ఇంగ్లాండు అయిర్లాండు దేశముల మైత్రికి భంగము కలుగకుండుటకు నేను సర్వశక్తులను వినియోగించితిని గాని అయిర్లాండు ప్రజల హక్కులను వదలుకొనుటను మాత్రము నేను సమ్మతింప లేను. నేనింతకంటె మరేమియును చేయజాలను. రెండు దేశముల ప్రజలకును బాధ కలుగకుండ చేయుటకే నేను కోరితిని. కాని ప్రతిసాలునను బ్రిటిషు వారికి 50 లక్షల పౌనులను కప్పముగా చెల్లించుటకు నేను నిరాకరించితిని. మధ్యవర్తుల పరిష్కారమునకు నేనంగీకరించెదను గాని విచారణకర్తల నియామకమును గూర్చి యెట్టి నిరోధమును ద కూడదు ఇంగ్లాండు దేశము వారి ఉద్దేశమునకు ఫలము విరుద్ధముగా నున్నది.

ఇపుడు మన సరకులను ఇతర దేశములకు పంపవలసి యున్నది. కాని మన దేశీయు లిప్పటివరకును ఆకలిచే పరితపించుచుండిరి కాని యిప్పుడు ని దేశమున ఆహారపదార్థము లధికముగా లభింపగలవు. ఆకలి గొన్న వారి కందరికిని దొరకునట్లు వారు ఆహారమును సమకూర్పవలెను" అని డివెలరాగారు నుడివిరి.

బొగ్గువిషయమున జర్మనీతో ఐర్లాండు కంట్రాక్టు చేసికొనుట

అయిర్లండువారు దిగుమతి [illegible] వేయదలచిన సరకులలో బ్రిటిషుదేశపు బొగ్గుగూడ చేరును.

ఇంగ్లాండు [illegible] దేశము [illegible] ప్రతిసంవత్సరమును ౨౦ లక్షల పౌను [illegible] బొగ్గు అయిర్లండునకు [illegible] నవి. ఇకముందు అయిర్లండు [illegible] బొగ్గును కొను [illegible] నిశ్చయించిరి.

జర్మనీవారు బొగ్గురవాణ [illegible] కొని డబ్లిను [illegible] ఈ బొగ్గును [illegible] అమోదించి [illegible] తెలియుచున్నది [illegible] సరకులను [illegible] పంపుటకు [illegible] బొగ్గు [illegible] కొనుటకును [illegible] తెలిసినది.

[illegible] డివెలెరాగారితో పాటు [illegible] చెరసాలలోనుండి తప్పించుకొనిపోయిన సెనేటరు మిలరాయిగారు సెనెటుసభలో నేడు మధ్యాహ్నము దిగుమతి పన్నులకు ప్రతికూలముగా మాటలాడిరి. [illegible] లో కలిగిన పరిస్థితులను మరల కలుగజేసి ఇంగ్లాండుతో మరల యుద్ధమునకు గడుగవలెనని డివెలెరాగారు కోరుచున్నారు" అని మిలరాయిగారు నుడివిరి.

అస్పృశ్యతా నివారణావశ్యకత

శ్రీ. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షత వహించుట

ఈ నెల 17 వ తేదీ భారతదేశమంతటను అస్పృశ్యతానివారణమునకై సభలు, ఉత్సవములు మొదలగు వానిని జరుపబడెను. చెన్నపట్టణమునందును ఆర్యసమాజమువారు నిన్న సాయంత్రము చైనాబజారు తమసమాజభవనమందు బహిరంగసభ నొకదానిని గావించి యుండిరి. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారీసభకు అగ్రాసనాధిపతులుగా ఆహ్వానింపబడిరి.

అధ్యక్షులు:

అంతట అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారాంగ్లమునం దుపన్యసించుచు అస్పృశ్యతా నివారణావశ్యకత నుగురించిగాని మాట్లాడవలసిన సమయము దాటెననిరి. భారతవర్షమునను హిందూ సంఘమున కంతకును అస్పృశత వేరుపురుగై, ఎనలేనినష్టమును కలుగజేసినది. హిందూసంఘ మీయత్యాచారమునం జేసి పతితమై, బలహీనమై, పరుగురలో నవ్వులపాలగుచున్నది. అస్పృశ్యతా నివారణావశ్యకతను గాంధిమహాత్ముడహోరాత్రములు చెవి నిల్లుగట్టుకొని ప్రబోధించుచునే యున్నాడు. „సాంఘికభేదము లంతరించనిది స్వరాజ్యమున కర్హులు గాజాలరని” మహాత్ముడు ఎన్నియో మారులు హెచ్చరించి యున్నాడు. ఈ సాంఘికవైషమ్యములు, కులభేదముల వలన భారతదేశ మిప్పుడు బహుళముగా పీడింపబడుచున్నది, సంఘవైషమ్యభావ మంతరింపనిది మన ... పరిపాలనాబాధ్యతల నిర్వహించుట కర్హతనుగడింపజాలము

„సర్వం ఖల్విదం బ్రహ్మ”

హిందూమతము „సర్వం ఖల్విదం బ్రహ్మ”యని చెప్పుచున్నది. బ్రహ్మము నిజే. ప్రతిజీవుడును బ్రహ్మమే. మన మతవిశ్వాస మిట్లుండినను, ఆచరణయందు మాత్రము హీనములయిన జంతువులను సైతము దరిజేర్తుము గాని, మన తోడి మానవులను ముట్టకొరుతుము. మన మతసిద్ధాంతములు, మన మతగ్రంధములు వేనిని బోధించుచున్నవో అట్టి బోధనలను మనమాచరించకలేము. సిద్ధాంతమునకును, ఆచరణమును భేదముండరాదు. అనుష్ఠానయోగ్యముగాని మతముగలని ప్రయోజనమావంతయును లేదు. „విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని శునిచైవశ్వపాకేచ పండితాస్సమదర్శినః” అని గ్రంధరాజమగు భగవద్గీత ప్రబోధించుచున్నది. వర్తమానకాలమునందు మనము అజ్ఞానాంధకారమున మునిగియున్నాము. పూర్వపు మహాత్మ్యత్వ మంతరించినది. మనజాతికి ప్రత్యేకవిలక్షణమగు విజ్ఞానము, నాగరికత మహత్వము శక్తి, చైతన్యములు నశించినవి. మానవుడు స్వార్థకాంక్షియై తన బాగునకై ప్రాకులాడుచున్నాడే కాని, సర్వమానవకోటిని సేవింపను విశాలహృదయమును కలిగియుండలేదు. భగవంతుని ఆరాధించవలయునని మనము సంకల్పించుచూ, మానవునకు చెరుగు తలపెట్టుచున్నాము. ప్రస్తుతము ప్రపంచమునందలి మతప్రవృత్తి యంతయు స్వార్థపరత్వముతో నిండియున్నది. అందుచేత మనము సువిచారమొనరించి మతసిద్ధాంతములకెల్లను మూలవిశ్లేషమగు నీయస్పృశ్యతామహా పిశాచమును మన సంఘమునుండి తొలగింపవలెను. శ్రీ. యం. సి. రాజాగారు ప్రస్తుతము హిందూసంఘమునం దైకమత్యసంసిద్ధికై గావించుచున్న కృషికిగాను నేను వారికెంతయును కృతజ్ఞుడను. నేను దినమున రాచకీయములను ముచ్చటింపదలంచుటలేదు. ఐనను మనజీవితమునందు రాచకీయములనిగాని, సాంఘికములనిగాని ఆర్థికములనిగాని, ధార్మికములనిగాని మనవిధులను వేర్వేరుగా విభజింపజాలము. ప్రస్తుతము మనదేశమునందు అల్పసంఖ్యాకులకు సంయుక్త నియోజకవర్గములు శ్రేయోదాయకములా, ప్రత్యేక నియోజకవర్గములు లాభకరములాయను సమస్య మిగుల తీవ్రరూపమును దాల్చి దేశీయులను ఆందోళనపరచుచున్నవి. శ్రీ. రాజాగారు ధైర్యము వహించి, సంఘవైషమ్యభావమును విసర్జించి విశాల జాతీయభావోపేతులై నిమ్నజాతులకు సంయుక్త నియోజక వర్గములనే కోరుచుండుట యెంతయు స్తవనీయము. గాంధిమహాత్ముడు మహమ్మదీయులకు గూడ ప్రత్యేక నియోజకవర్గముల నొసంగుట కంగీకరించెనే గాని, హిందూసంఘమునందు అస్పృశ్యులకు మాత్రము ప్రత్యేక నియోజకవర్గముల నిచ్చుటను సమ్మతించి యుండలేదు.

మన మచిరకాలములో ప్రజాస్వామిక ప్రభుత్వము నీదేశమున సంస్థాపింప నున్నారము. అట్టిపరిపాలనావిధానమందు ఏకులమువారైనను, ఏసంఘమునకు చెందియుండినను ఎల్లరును సమానహక్కులననుభవింపగలరు. లేపాక పంచమసోదరులే మెజారిటీ వహించిన, బ్రాహ్మణాబ్రాహ్మణు లందరును వారి ననుసరించి నడువవలసియుండును. ప్రపంచమంతయు మహావేగమున ముందు నడచుచున్నది. అట్టిచో మనము మూలసత్యము గ్రహించి, వెనుకబడిపోయిన ఆత్మహత్యజేసికొనినవార మయ్యెదము పతితసిందయందున్న మనజాతి నుద్ధరించుటకు మనలో మహామహులు ప్రభవించుచున్నారు. స్వామి శ్రద్ధానందుడు హిందూజనోద్ధరణమునకై తన జీవితమంతయు గడపి, తుదకీ యుద్యమమందే యసువుల బాసెను. త్యాగస్వరూపుడగు గాంధిమహాత్ముడు మన విముక్తిని కోరియే తనజీవితమును మానవసేవయందు గడపుచున్నాడు, రవీంద్రనాథ టాగోరు కవిసామ్రాట్ భావనాశక్తియందు మన జాతిని ప్రపంచమందంతట అగ్రపీఠమున నుంచినాడు. ఇటులనే శ్రీ జగదీశచంద్రబోసు, పి. సి. రే మున్నగు మహనీయులెందరో ప్రపంచవిఖ్యాతి నార్జించియున్నారు. కాని మనయందైకమత్యము మాత్రము కొరవడియున్నది. కావున మనమెల్లరము కలసి, ఆలోచించి, ఏదేని కార్యక్రమమును నిర్ణయించుకొని, పతితులైయున్న మన పంచమసోదరులను కరావలంబన మొసంగి, భారతజాతి యైక్యతను ప్రపంచమునకు చాటవలెను. మనచెప్పుచేతలకు భేదముండరాదు. మనము నమ్మినదాని ననుష్ఠింపగల సాహసము లేనందేని మనజీవితములు నిష్ప్రయోజనము. వెంటనే మీసంకల్పమును కార్యరూపమును దాల్చజేసి. శతాబ్దములుగా మనసంఘమున ప్రక్కతోడుగా నిలచియుండిన మన పంచమసోదరులను నేను మాతృసంఘమును వీడిపోకుండునట్లు వారిని ఆదరించుడు. మహమ్మదీయులేమోకాని ఇతరు లెవ్వరిపట్లనైనను మన కట్టి విరోధభావమును లేదు. కాని మనసంఘమునందు మాత్రము మనము ఐకమత్యము బలమొకట్టుటతోటు కలిగియుండుటావశ్యకము. ఆర్యసమాజసభ్యులీదేశమున చేయుచున్న కృషి సర్వజనాదరణీయమును, ప్రశంసనీయమునైయున్నది. హిందూసంఘమును లేవనెత్తుటకై వారు పాటుపడుచున్నారు. దీనజన సముద్ధరణ కార్యములందు వారికి సర్వవిధముల చేయూతనొసంగుట మన ముఖ్యధర్మము. వారుపంచములకు సంస్కారము కలుగజేసి అగ్రవర్ణులనుగ జేయసంకల్పించియున్నారు „జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః” కావున ప్రతిమనుజుడును వారి యుకర్మచేతనే తనవర్ణమును బడయుచున్నాడు. ప్రస్తుతము బ్రాహ్మణులందరును దాస్యవృత్తియందే నిమగ్నులైయున్నందున శూద్రులుగామారియున్నారు. దేశమును, మానవకోటిని సేవింప సంకల్పించినవారితరులు కలరు వారందరును బ్రాహ్మణులు (హరిజనులు) కావున వర్ణభేదమెందుగలదు? మనము దృఢసంకల్ప మూనినమేని ఈ విభేదములన్నియు క్షణమాత్రములో నశించిపోగలవు. మనమిరువదియవ శతాబ్దమున నున్నాము. చైనా, జపాను మొదలగు ప్రాచ్యఖండములన్నియు మనకగ్రభాగమున నడచుచున్నవి మనలో మన కిన్నియంతరము లుండుటం జేసికదా మన మొక జాతిగా ముందడుగు నిడజాలకున్నాము. ... మీరందరు నేటినుండి ఈ యస్పృశ్యతను రూపుమాప నిశ్చయులై పాటుపడి, ఆర్యసమాజమువారి కార్యక్రమమునకు తోడ్పడగోరెదను.” అని పల్కిరి. (హర్షధ్వనులు)

శ్రీ పండిత కేశవదేవశాస్త్రిగారు: పిమ్మట ఆర్యసమాజమువారి కేవలము ఉపన్యాసములతో తృప్తిజెందక ఈ సమస్యా పరిష్కారమునకై శక్తివంచనలేక పాటుబడగలరనియు, ముఖ్యముగ సర్వ వర్ణములవారును కలసి భుజించు నొక విందునేర్పాటుచేయుటవల్లయు, పిదప అస్పృశ్యుల దేవాలయ ప్రవేశమునకై ఉద్యమమును నిర్వహింతుమనియు, ఇందులకు హిందువు లెల్లరును తోడ్పడవలసినదనియు కోరిరి. సాంఘిక విభేదములు పంచములలో కూడ కలవనియు, అగ్రవర్ణులందరికి బోరాడను సామర్థ్యము వారి మానసములందె కలవనియు, అట్టిభావములను వారు ముందు విసర్జింపవలెననియు ఆర్యసమాజమువారు మానవునకు మానవునకట్టి భేదమును పాటింపరనియు వారి దృష్టిలో అందరును సమానులే యనియు ప్రస్తుత మీ యస్పృశ్యతా మహాదోషమువలన ఈదేశమున 60 లక్షల క్రైస్తవులు కలరనియు, అందు 48 లక్షలు మదరాసు రాజధానివారనియు వీరిలో నూటికి 99 మంది పంచములనియు కావున ఈసమస్యను వెంటనే పరిష్కరించి పంచములను దరిజేర్చనిచో గొప్పముప్పు వాటిల్లగలదనియు పంచమసోదరులు కర్మిష్ఠులవలె దేశమందంతటను తమ సంఘముల స్థాపించుకొని కట్టుబాటుతో నుండిన త్వరలో జయముబడయగలరనియు, స్వమతరక్షణార్థమై తగినప్రయత్నములు చేసికొనుటావశ్యకమని పల్కిరి.

పల్లెటూరి ప్రజల నివేదనము

వేలేరు

(విలేఖరి)

ఇది వరంగల్లు జిల్లాలోని యొక గ్రామము. ఇచ్చట వీరభద్ర గ్రంథాలయమను పేర నొక పుస్తక భాండాగారము కలదు. ఇది సుమారు మూడు వత్సరముల క్రింద స్థాపితమైనది. ఆంధ్ర దినపత్రిక మొదలైనవి వచ్చుచున్నవి. ప్రతిదినము సుమారు ౧౦ మంది చదువుటకు వచ్చెదరు. దీనిలో ౪౦౦ గ్రంథములు కలవు. దీని కార్యదర్శియగు శ్రీయుత విశ్వేశ్వరరావుగారు తెప్పించి యిచ్చుచున్నారు. వీరు చాల శ్రద్ధగా పని చేయుచున్నారు. వీరికి సహాయకులుగా శ్రీయుతులు గిరిధరరావుగారును, వేంకటయ్యగారును పనిచేయు చున్నారు. ఇచ్చట ౬౬౭ ఇండ్లు, ౩౩౩౩ జనులు కలరు. ప్రైమరీ పాఠశాల ఉన్నది. ఉత్సాహవంతులగు గ్రంథాలయ కార్యదర్శిగారు స్వంతమునుండి డబ్బుకట్టి టపాఖానా పెట్టించినారు ౨౨ వర్తకుల యిండ్లున్నవి. వర్తకసంఘ స్థాపన ప్రయత్నములు జరుగుచున్నవి. శ్రీయుత విశ్వేశ్వరరావుగారి దేశాభిమానమును త్యాగబుద్ధియు, వారి సహాయకుల అభినివేశము ప్రశంసార్హములై యున్నవి. ఇట్టి గ్రంథాలయములన వార్షికోత్సవములు జరుగుచుండుట మంచిది. దానివలన జనులలో విద్యాభిరుచి కలుగగలదు.

శ్రీ వీరభద్ర గ్రంథాలయము వేలేరు

సహా రేవరు ౭.—

నేడు పగలు మూడు ఘంటలకు శ్రీమాన్ విద్వాన్ వానమామల వేంకటాచార్యులగారి అధ్యక్షత క్రింద గ్రంథాలయ భవనమున నొక సభ సమావేశపరుపబడెను. వర్తకులు, రైతులు, పత్రికావాచకులు, మున్నగువారు సుమారు (౫౦) మంది సభ నలంకరించిరి. శ్రీయుత గోవిందయ్యగారి (విద్యార్థి) చేత ప్రార్థనానంతరము అధ్యక్షులవారు, విద్య, గ్రంథాలయములు, ఐకమత్యము, వీనినిగూర్చి మృదు మధురముగా ఎల్లరకు విశదపడునట్లు సుమారు ఒక ఘంటకాలము ఉపన్యసించిరి. కేంద్రసంఘ ప్రచారకులగు శ్రీయుత మన్నవ వేంకటరామయ్యగారు కేంద్రసంఘముగారి ప్రచురణముల గురించియు అందు ముఖ్యముగా వర్తక స్వాతంత్ర్యము వెట్టిచాకిరి, గ్రంథాలయములు, వీని విషయమై కడు విపులముగా బోధించిరి. శ్రీయుత బొడ్డుపాటి వేంకటప్పయ్యగారు బి. ఏ. గ్రంథాలయముల లాభములగురించియు, శ్రీయుత మన్నవ సీతారామారావుగారు బి. ఏ (గబ్బ నర్సింగాపుర ము ఆంగ్లోపాధ్యాయులు) రాత్రి పాఠశాలల లాభములను గురించియు, బహుచక్కగా ఉపన్యసించిరి. అధ్యక్షులవారి ముగింపు వాక్యముల పిమ్మట చౌదరి విశ్వేశ్వరరావుగారు గ్రంథాలయ కార్యదర్శి అధ్యక్షులవారికిన్, ఉపన్యాసకులకును, సభ్యులకును గూడ కృతజ్ఞతను తెలిపిరి. సాయంకాలము (గం॥ ౬-౩౦) కు సభ కరతాళధ్వనుల పై విసర్జింపబడెను.

ది. [illegible] ఫ [illegible] [illegible] రాజు అధ్యక్షత [illegible] [illegible] మండి [illegible] [illegible] గ్రంథాలయము [illegible] గ్రంథాలయములలో [illegible] [illegible] ఒక నమూనా [illegible] గ్రంథాలయము [illegible] కార్యదర్శిగారు [illegible] [illegible] ప్రబోధించిన ప్రభు [illegible] గ్రంథాలయముల [illegible] గ్రంథాలయములకు అధిక [illegible] విద్యాభివృద్ధికై తోడ్పడుచున్న [illegible] గ్రంథాలయముల సహాయ్యడవలెను.

"ప్రచారము"

ములుకనూరు గ్రామము

౯. ౧౨-౧౦-౪౧ స. నేను కరీంనగరము జిల్లా హుజూరాబాదు తాలూకాలో చేరిన "ములుకనూరు" గ్రామమునకు శ్రీయుత మన్నవ వేంకటరామయ్యగారు "కేంద్రసంఘ ప్రచారకులును" వారివెంట శ్రీయుత చౌదరి విశ్వేశ్వరరావుగారు "కార్యదర్శి శ్రీ వీరభద్ర గ్రంథాలయము, వేలేరు" శ్రీయుత మన్నవ సీతారామారావుగారు బి. ఏ. "ఆంగ్లోపాధ్యాయులు గబ్బ నర్సింగాపురము" కేంద్రసంఘ ప్రచారము కొరకై వెళ్లి అచ్చట వుంచబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దర్శించినారు. పాఠశాలలో (౬౦) అరువదిమంది పిల్లలుగలరు. ఉపాధ్యాయులు మాత్రము నొక్కరే వున్నారు. ఇదివరలో యిద్దరుపాధ్యాయులుండెడివారట ప్రస్తుత మొకరిని అచ్చటినుండి తీసినారు. ప్రధానోపాధ్యాయులు ఒక్కరే ఇంతమంది పిల్లలకు విద్య నేర్పుట కష్టము! అభివృద్ధిలోనున్న నిట్టి పాఠశాలలో నొక్కరే వుపాధ్యాయులుండుట కడు శోచనీయము. గ్రామములో మాత్రము కారణాంతరములచే ప్రచారము జరుగలేదు. గ్రామములోని పోలీసుఠాణా దఫేదారుగారు కేంద్రసంఘ ప్రచురణములైన, వెట్టిచాకిరి, వర్తక స్వాతంత్ర్యమును, రెండు పుస్తకములను (౨) రెండణాల డబ్బులిచ్చి తీసుకొనినారు. తిరిగి ప్రచారమునకై వారము పదిదినములలో ఆదేగ్రామము పోగలరు.

అంగీరస నామ సంవత్సర ఆషాఢ శు॥ ౧౧ రోజున వేలేరు వర్తకులు సమావేశమయ్యి సంఘమును యేర్పాటుచేసుకొని వ్రాసుకున్న నిబంధనలు.

ఉద్దేశములు

౧. వర్తకులయందు పరస్పర సానుభూతిని కలిగించి వర్తకాభివృద్ధికై పాటుపడుట.
౨. వర్తకులయందుగల సాంఘిక దురాచారములను సవరించుకొనుట.
౩. ధర్మాదాయమువల్లను ఇతర ఆదాయమువల్లను వచ్చు ద్రవ్యమును విద్యాభివృద్ధికిని సంఘాభివృద్ధికిని వెచ్చించుట.

నియమములు

౧. కొలపాత్రలను తూనికరాళ్లను సరిఅయినవి వుంచుకొనవలెను.
౨. ఇచ్చి పుచ్చుకొనుటలో ఒకేవిధమైన వాటిని వుపయోగించుకొనవలెను.
౩. మనలో యొకరి ఇంటిలోగాని శుభా శుభకార్యములు కలిగినయడల అందరుమకలసి నెరవేర్చవలసినది.
౪. సరిఅయిన కారణములేక సహాయమునకు రానియెడల (౦-౪-౦) ధర్మాదాయము ఇవ్వవలయును.
౫. మనలో మనకు సాధారణమైన తగాదాలు కలిగినప్పుడు మనము యేర్పరచుకొనిన కార్యనిర్వాహకులు చెప్పినట్లు పరిష్కారము చేసుకొనవలసినది.
౬. మనలో యొకరికయిన ఏదయిన అన్యాయము జరిగినప్పుడు అందరము కలసి దానిని నివారించవలసినది.
౭. ప్రతి అమావాస్యరోజు అందరు సంకోచములు బందుచేసి నిర్ణయించుకున్న స్థలమునకు రావలయును.
౮. గ్రామములోవుండి సరిఅయిన కారణములేక సభకురాని యెడల (౦-౪-౦) ధర్మాదాయము ఇవ్వవలయును.
౯. మూలధనముక్రింద ఇదివరకువున్న పద్ధతి ప్రకారము అవసరము కలసి (౩-౨) ముప్పయిరెండు రూపాయిలు కార్యదర్శికి యివ్వవలయును.
౧౦. గర్తనుచుకాలు ఇదివరలోవున్న పద్ధతి ప్రకారం సంఘమునకు [illegible] యివ్వవలసినది.

ఈ క్రిందివారిని కార్యనిర్వాహక [illegible] దయున్ను [illegible].

అధ్యక్షుడు: [illegible] శెట్టి [illegible]య్యగారు.
కార్యదర్శి: [illegible] శెట్టి [illegible]య్యగారు.
సహాయ కార్యదర్శి: అనంతుల [illegible]య్యగారు.
కోశాధ్యక్షుడు: [illegible] రాజయ్యగారు.

కార్య నిర్వాహకులు

అనంతుల వీరయ్యగారు
మాదిశెట్టి వీరమల్లగారు
మాదిశెట్టి రాజవీరయ్యగారు
చెవుమూరి నాగయ్యగారు
మాదిశెట్టి ముత్తయ్యగారు

బూర్గంపాడు

(ఒక విలేఖరి)

బూర్గంపాడుకు కొత్తగూడెం ౨౪ మైళ్లు అనుదినము, ప్రాదాచలం బూర్గంపాడు వచ్చే ప్రయాణీకులు కొత్తగూడెంలో రైలుదిగి మోటారుపైన యిచటికి వస్తూవుంటారు. లోగడ స్టేషన్‌నుంచి బూర్గంపాడుకు ౨-౦-౦ మోటారు తీసుకుంటూవుండేది. అంగ్రేజి ఇలాకాజనులు వచ్చినప్పుడు, వాండ్లు మోటారు అంటారు చదువురాని కండక్టరు సహితం టి. జి. అంటూ బండీ రు. ౨-౦-౦ లు వసూలుచేస్తూ వుంటారు. యీ బీదలను కొంతమంది అధికారుల దయవల్ల ౧-౪-౦ మోటారుకి ఎక్కువతీసికొకూడదు. అని ఒకశిక్షము యేర్పరచినారు. అయినను అప్పుడప్పుడు ఎప్పటి ఆచరణ అమలుకు వస్తూవుంటుంది మధ్య ఏమైలురాయివద్ద ఎక్కినను విచక్షణలేదు. మొత్తం ౧-౪-౦ కావాలెనంటారు. ఆదిలావియద్దము అని ఎవరైనా అంటే మొదలు ఆచటదిగి కాలుకు బుద్ధిచెప్పవలసి వస్తుంది. గనుక తనుపరి యేమీ కాయతు అయినా చేయవచ్చును. అనిత లచి బయలుదేరక తప్పదు. ఎవరికివారు ఒక ఆరతేదా అంటూవుండటమే తప్ప పనిచేరచుకొని చెప్పుకొనే బూనినను తగు న్యాయఖండన అవుతుందని తోచదు.

రెడ్డిపల్లి

కరీంనగరము జిల్లా హుజూరాబాదు తాలూకాలోని ఈ గ్రామవాసులు—ముఖ్యముగా మన్నెపువారలు చాలకష్టముల పాలగుచున్నారు. వీరి కష్టములలో ముఖ్యమైనది వెట్టిచాకిరి. మహాఘనత వహించిన నిజాము ప్రభుత్వమువారు వెట్టిచాకిర్ని తొలగించుటకై ఫర్మాను జారీచేసి యున్నారు. దాని ప్రకారము కొన్ని నియమములు జారీ చేసినారు, కాని వాని ప్రకారము అమలు జరుగుటలేదు. ఈ విషయములో ప్రభుత్వమువారికి ఎవరైనా వ్రాసి కష్టములు తొలగించినచో వందనము లర్పించెదము.

పోతుల జాను,
రాజన్న, రామయ్య, ఎల్లయ్య,
బుచ్చయ్య, నర్సయ్య, లచ్చన్న,
బూమయ్య.

పై విధమున మాకు లేఖవచ్చినది. ఈవిషయమున ఏయే గ్రామములో జనులకు వెట్టిచాకిరి విషయమున కష్టపడుచున్నారో, ఆయా గ్రామములవారు రివిన్యూ, పోలీసు శాఖలకు మంత్రులగు శ్రీ కర్నలు ట్రెంచి దొరగారికి విజ్ఞాపనలు పంపుకొనుట యుక్తము. శ్రీ దొరవారు న్యాయము అనుగ్రహించగలరని మాకు నమ్మకము కలదు.

ఆం. కే. కార్యదర్శులు.

రుద్రంగి

(ఒక విలేఖరి)

యీ గ్రామము సిరిసిల్లా తాలూకా కరీంనగర్ జిల్లాలోచేరినది యిది తాలూకా గ్రామమునుంచి సుమారు ౨౪ మైళ్లదూరమునయున్నది. యిచ్చటి జనసంఖ్య ౩౦౦౦. గృహసంఖ్య ౭౦౦ యిక్కడ ఒక సర్కారి పాఠశాలకలదు యిక్కడి జనులలో విద్యనభ్యసించు శాకర్యముల నుపయోగించువారు చాలతక్కువ మనదేశములో బాలురవిద్యసంగతి యిట్లుండ బాలికలవిద్యసంగతి వేరె అనగనవసరములేదు. యిచ్చట నొకవారములో జులనుంచి చాలమందులు నుండుయున్నవి.

యీ గ్రామపు అడవులలో నొక సంవత్సరమునుంచి ౩-౪ పెద్దపులులు సంచరించుచున్నవి గతసంవత్సరము ఒక మనిషిని ౧౦-౨౦ యెద్దులను చంపెను యిక్కడి పెసంగల పోలీసువారికి తెలియచేయగా వారు జవాబు అవ్వల్ తాలూకదారు కరీంనగరునుంచి అనుపమ్ము కొన్ని యిక్కడి జనులకు పెద్దపులిని కాల్చివేయుటకు అజ్ఞ యిచ్చిరి ఈవిషయము చాల ప్రయత్నములు జరుపబడెను ఒకరోజు దపుడు యికే ప్రయాణములోనుండి ఒక పెద్దపులి ఒక ఆవును చంపెన సంగతి తెలుసుకొనెను. ఇతను చచ్చిన ఆవువద్ద తెల్లవారి కాచుకొనియుండెను వ్యాఘ్రము రాగానే దుపాకితో కాల్చెనుకాని అడిచాల గొప్పగాయము పొందినను, నెత్తురుబిడుచుచూ పరుగెత్తి పోయెను బహుశ యిది యేకస్థానో చచ్చియుండవచ్చును.

దీనివిషయము అడవిశాఖ చౌకీదారు మల్యాలగారు యీ యాదవునికి కృతజ్ఞత వెల్లడించేబడలు వానితుపాకి తీసుకొని జ॥ అమీనుసాహెబు జగిత్యాలగారికి పంపెను, యిందువలన యిక్కడి జనులు సర్కారి ఆజ్ఞ పొందినను పెద్దపులిని తుపాకితో కాల్చుటకు సిద్ధముగాలేరు ఒకవారములోజులక్రింద టయిక్కడ ఒక పెద్దపులి మనిషిమీదపడి వానికి తీవ్రమయిన గాయములు గావించెను. అతడు జీవించే ఆశలేదు.

యిప్పుడు సర్కారువారు పోలీసుశాఖవారిద్వారా న అడవిశాఖ వారిద్వారా జనులకు యిట్టి క్రూరజంతువులను తుపాకితో కాల్చుటకు అనుమతి యివ్వగలరని వేడుచున్నాము.

మెదకు

(స్వకీయ విలేఖరి)

శ్రీకృష్ణ గ్రంథాలయము

మెదకు, షహారేవరు ౨:—

ఇచ్చటి విద్యార్థులు కొందరు మనమొక గ్రంథాలయము పెట్టుకొన్న బాగుగనుండునని యనుకొని శుక్ల సం॥ ఆశ్వయుజ శు॥ ౧౦ రోజున తమ వద్దనున్న బడిపుస్తకములతో గ్రంథాలయమును స్థాపించిరి. యుత్సాహవంతులగు యువకుల కృత ఫలితముగ ఈ. ౨. తిరు స్న ౧౩౩౯ తేదిన ప్రథమ వార్షికోత్సవము శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారి యధ్యక్షతతో జయప్రదముగా జరుపబడినది.

తమవద్దనున్న బడి పుస్తకములతో ప్రారంభింపబడిన గ్రంథాలయ మిప్పుడు ౪౨౩ పుస్తకములతోను రెండు దిన (బలిపేట–ఆంధ్ర) పత్రికలు ఆరు (భారతి, గృహలక్ష్మి, ఆరోగ్యపత్రికౌశిక, ఖాది, బ్రహ్మచర్య, ఇండియన్ రివ్యూ) మాస పత్రికలు ఒక ద్వైవార (గోలకొండ) పత్రికతోను విరాజిల్లుచున్నది, ౫౦ మంది చందాదారులు గలరు నెలకు రు. ౧-౨ ఆదాయవ్యయములు గలవు. కార్యదర్శులకు ఇప్పుడున్న యుత్సాహము పట్టుదల నిలచియున్నచో ఆదర్శప్రాయమగు గ్రంథాలయము కాగలదు.

రెండవ వార్షికోత్సవ కథ

వీరి అదృష్టమువలనో వారి మరాదృష్టమువలనో [illegible] రపాటు చేతనో ఎట్లో అనుజ్ఞ దొరకి ప్రథమ వార్షికోత్సవ మాత్రము జరిగినది. రెండవదానికొరకు ౧-౨-౪-౪౧ తేది [illegible] కసభ జరుపదలంచి ౫౩ గష్తీ ప్రకారము. ౨౬-౩-౪౧ నాడు గ్రంథాలయ కార్యదర్శిగారు అవ్వలు తాలూకుదారు మెదకుగారికి విజ్ఞప్తి పంపుకొనిరి. ౩-౪-౪౧ తేదిన దరఖాస్తుపై టిక్కెట్టులేదు గనుక రుసుము అదాలతు ౦-౧-౦ పంపవలసినదనియు అనుజ్ఞ ఇచ్చుటకై పోలీసు మొహతమీం గారి మశ్విరా కొరకు వ్రాసినాననియు జవాబు నిచ్చిరి.

౪ వ తేదిన మరల నొక విజ్ఞాపనను పంపుకొనిరి. ౬ వ తేదిన రుసుము అదాలతు పంపినాము సభ సమావేశపు తేదీలు సమీపించుచున్నవి. త్వరగా అనుజ్ఞ ప్రసాదింప గలరు అని వ్రాసుకొన్నిరి. ౧౧ తేదిన మరల నొక విజ్ఞాపన సభ రేపేగనుక త్వరగా అనుజ్ఞ ప్రసాదింపగలరు. ౧౩-౪-౪౧ తేదిన తాలూకుదారుగారు ఇట్లు వ్రాసినారు. ఉపన్యాసకులెవరు నివాసమెక్కడ వృత్తియేమి అధ్యక్షులెవరు ఏవిషయములపై ఉపన్యాసములు జరుగునో రాజకీయములు ఉపన్యసింపరుగదా, దీనికి జవాబుదారీ మీయందే యుండును.

౧౫-౪-౪౧ న. నాడు గ్రంథాలయ కార్యదర్శిగారిట్లు జవాబు వ్రాసుకున్నారు. అయ్యా పై వివరములు మొదట దరఖాస్తులోనే వ్రాసుకున్నాము. అయినను మరల తెలుపుచున్నాము. అధ్యక్షుడు ఇచ్చటి మిషన్ స్కూలు ఉపాధ్యాయుడు వారిపేరు సూర్యారావుగారు (బి. ఏ. యల్.టి) రాజకీయములు ఉపన్యసింపబడవు. గ్రంథాలయములు విద్య, పత్రికల వినియోగమును గురించి మాత్రమే ఉపన్యసింపబడును. ఉపన్యాసకుల పేర్లుముందే చెప్పజాలము. క్రిందటి సం॥ కొన్ని షరతులతో అనుజ్ఞ ప్రసాదించినారు. జాబితాలు పంపబడు చున్నది. తమరు ఆ షరతులతోనైనా అనుజ్ఞ ఇవ్వగలరు. రాజకీయము ఉపన్యసించినచో మేమే జవాబుదారులము అని వ్రాసుకొన్నిరి.

౨౪-౪-౪౧ జ్ఞాపకము చేయుచు మరల నొక దరఖాస్తు పంపుకొనిరి. అనుజ్ఞ వచ్చిన తర్వాత తేదీలు నిర్ణయించుకొనెదము. మొదట నిర్ణయించిన తేదీలు గడచిపోయినవి. త్వరగా అనుజ్ఞ దయచేయగలరు అని. ౨౬-౪-౪౧ తేదిన తాలూకుదారుగారినుండి ఇట్లు జవాబువచ్చినది. మహాకమే సర్కారుకు వ్రాసినాము జవాబువచ్చిన తరువాత తెలుపబడును. ౧-౫-౪౧ న. ఇజాజతువచ్చినచో దయచేసి పంపగలరు అని మరొకవిజ్ఞాపన పంపుకొనిరి.

౧౫-౫-౪౧ తాలూకుదారుగారి నుండి జవాబు మహాకమే సర్కారుకు వ్రాసినాము జల్ది మోఖూఫు చేయగలరు అని వచ్చినది.

౨౬-౫-౪౧ మరల విజ్ఞప్తి ౨-౬-౪౧ జవాబు, ఇంకను ఇజాజతు రాలేదు.

౨౨-౬-౪౧ మరల విజ్ఞాపనజవాబులేదు. ౨౦-౭-౪౧ మరల విజ్ఞాపన ఇజాజతు వస్తే పంపగలరు జవాబులేదు.

విజ్ఞాపన నంపినంత వీరికిని జవాబులు వ్రాసివ్రాసి వారికిని విసుగు జనించినది కాబోలు ఉభయులు విరమించుకొన్నట్లు కనబడుచున్నది.

౨-౬-౪౧ నుండి జవాబు ఇచ్చుటయు తాలూకుదారుగారు మానుకున్నారు ౨౦-౭-౪౧ నుండి విజ్ఞాపనము నంపుట కార్యదర్శిగారు మానుకున్నారు.

ముందేమి జరుగునో

గష్తీ ౫౩ ప్రకారము ఇప్పుడైనను తెలిసినదా?

పేరులేని యొకరికి ప్రత్యుత్తరము

[గతసంచిక తరువాయి]

కొమ్మూరి బాలబ్రహ్మానందము

తమరప్పుడేల నన్నడుగలేదు. తమకోట శెల్లముం దేనా నోరుమూసుకొనిపోయెనా కునుకుచుండిరా భయపడిరా! తమ శేకారణముచేతనైన మూరకుండినను నాకథలను చాలామంది ప్రజలువత్తురే వారందరికిని నారాయణదాసుగారెరుకలేనివారా నేను నారాయణదాసుగారిని దూషించిన నెల్లరుమూరకొందురా మీవలె వారలకు ప్రేమలేదా కావున నిదియు పట్టదని చదువరులెరుంగుదురు. ఎవరెట్టిమాట సభలలో ననగలరో తెలుసుకొనజాలనిచో వెంకటశాస్త్రిగారును నారాయణదాసుగారును ఇంత పేరును సంపాదింపజాలరు. కావున నేనట్లందునో అననో వారికి తెలియును. అట్లు తెలియక తమవ్రాతనే వారు విశ్వసించినచో వారికి నను జడియవలసినపన్నుగాని వగవవలసినపనిగాని లేదు. పగయున్నవానినిగొట్టబోయి భక్తియున్నవారికి తగిలెనన్నట్లు నన్ను బజారున బెట్టదలంచి (అగౌరవింపదలంచి) సజ్జనులగువారు నాచే [illegible] వారి పరువు పోగొట్టినారు ఇట్టితమపై వారికెంత నమ్మకము గౌరవము ప్రేమయుండునో తెలుసుకొనుడు.

"మాసములో వీసము హరించిన"ట్లంటి రిదేనాటి యార్యోక్తియో ఇంద్యామునకేమి సంబంధమో దీనిటీకా తాత్పర్యములు వ్రాయగోరెదను.

"స్వీయధనము కొంత వ్యాచకధనము బెట్టి స్వర్ణమంజీరము చేయించుకొనె"నంటిరి కష్టార్జనముచే గౌరవముగా జీవనము చేయుచున్న వ్యాచకునిగాను! గొప్పయోగ్యులచే బహుమానములందినన్ను స్వంతధనముచే మంజీరము చేయించుకొంటి ననియు నంటిరి రిందువలన తమకేమిలాభము! తమకిదియుక్తముగా తోచెనా! నన్ను వ్యాచకునిగాను నామంజీరముచేయించుకొన్నదిగాను ప్రకటించినచో తమకెంతకష్టమగునో యోచించుకొనుచుండుడు.

ఇట్టి తమ వ్యాసాభాసము జూడగా అనుముకొండ సత్యనారాయణ నాయుడుగారనే [illegible] చున్నట్లు తోచుచున్నది.

అట్లు లా నా యు డు గా రు బూ తు లు తిట్టుచు కొట్టుటకు తయారైనచో గాలిగూడెపు రామభక్తసమాజికు లాడువారలని మీయభిప్రాయమా? సత్యనారాయణనాయుడుగారొక్కరికే బెదరియూరకొంటి రనుకొంటిరా వారి సమాజములోనికి వేరొకరువచ్చి తిట్టుటకు కొట్టుటకు సిద్ధమైనచో తిరిగి వానినే కొట్టుదురు. లేకున్నచో ప్రపంచమువారికి తెలియపర్చుదురు. సు॥ ౫౦ మందిసమాజికులు వేయిమంది ప్రజలు పౌరుషహీనులుకారు. మీ వ్రాతలందున నాయుడుగారు తిట్టనులేదు, కొట్టబోవనులేదు. మీరును సత్యనారాయణనాయుడుగారికిని విరోధముండి యిట్లువ్రాసియుందురని తమ వ్యాసముంజదివినవారెవరును రామభక్తసమాజికులను గ్రహింపకపోరు. ఉత్తమునిచెప్పుడును విద్వాంసులగౌరవించుటయే [illegible] నాకు మంజీరమును బహూకరించినవారును [illegible] ధన్యవాదము [illegible]!

మహారాజశ్రీ [illegible] నారాయణరావుగారికి నెల గ్రంథమంకితమిచ్చినవారికి నష్టముగలదని సూచించిరి. నేను గ్రంథమంకితమిచ్చిన వత్సరమే శ్రీ నారాయణరావు జమీందారుగారు మాసమాన్యముక్రింద జాటుమిల్లునకు లాభముగా శ్రీ [illegible] సు॥ ౧౦౦౦౦ వేలరూపాయిల విలువగల వజ్రకంకణము భాగస్తులు బహూకరించిరి. అయినకేకాదా శ్రీరామ [illegible] లో రెండవభాగము పట్టాభిషేకము నంకితమిచ్చి మహారాజశ్రీ పి. సుందరరామలింగనాయుడు (మింటు యింజినీయర్) గారికి పుత్రరత్నముదయించెను. మరియు నాచే రచింపబడిన హరికథావిధానము నచ్చొత్తించిన బ్రహ్మశ్రీ కోకిలపర్తి వీరాచార్యులు (సిల్పవిద్యా రాజమండ్రి.) గారికి పుత్రుండుపుట్టెను. లేకలేక చాలాకాలమునకు సంతానముగల్గెన్న వారు బ్రహ్మానందమందిరి. కావున నాగ్రంథములు కళలొసంగినవారికిగాని నాచే కథలంజేయించినవారికిగాని నష్టముకలుగలేదు.

రిగణము, అగ్నేయము, అని రీయాగ్నేయము [illegible] నిదియా! బీజమా! గణమా! మీ యభిప్రాయము తోచకున్నది నా గ్రంథమున కొదిపద్యమేదో అందురగణమేకో అగ్నేయమేదో; అగ్నేయ మప్పులనిప్పెట్లగునో ఎందువలన చెప్పుడా జమీందారుగారి కప్పుడెట్లయ్యెనో వివరముగా వ్రాయింపుడు ఆంధ్రదేశమంతటను విఖ్యాతిగాంచిన శ్రీనారాయణరావు గారికప్పుడెయ్యో నన్నివ్రాసిరి. వారుమాయన్నిమిజూచినార మిమ్మడుగుటకు సిద్ధముగా నున్నాను. వారు చెప్పుటకు సిద్ధముగానుండుడు.

ఛంధశ్శాస్త్రమేదున్నదన్న తమరు వ్రాసినమాట నిర్ణయమే ఏలన నాకు సంబంధములేని యాగ్నేయమును రగణమును నాకు గలుపుచున్నా [illegible] చున్నది. తమకు ఛందశ్శాస్త్రమేమో తెలియనట్లు వ్రాసి దాన్ని నేడ్పించకూడదను.

"స్వల్పవిద్యయును లేని యీ హరిదాసు పెద్దలపాలించిరో"యంటిరి స్వల్పవిద్యయును లేనివారికే [illegible], ఆంధ్రభాషాసేవకులన్న మీ [illegible] సుబ్బరాజు గారికి నాపై ప్రేమయెట్లు కలుగును మీ [illegible] సరిగానున్నట్లు తోచదు. ఆంధ్రభాషాసేవకులు నేను పెద్దలను దూషించువాడనైనా నా గ్రంథము [illegible] నాపై పద్యములను వ్రాసి యుపన్యసింతురా నాకు [illegible] బహూకరింతురా? నాయోగ్యత తెలుసుకొన్న బుధశాలురగుటచేతనే యిట్టిగౌరవము లొసగిరి. అట్టివారిచ్చిన సన్మానపత్రములను నాకు గౌరవము గలుగుచున్నదను నభిప్రాయముచేత నా హితులగు అ. కొం. సత్యనారాయణ నాయుడు గారచ్చొత్తించి పంపిరి. అట్టినాయుడుగారి శ్లేషవచనప్రయోగములు జేసిరిగాన మిమ్ములను సమాధానపడిగెదరట ఏమిచెప్పుదురో యోచించుకొనుడు.

సుబ్బరాజుగారికి మతిపోయినదా అని వ్రాసినారు. వారికి మతిపోలేదు. నాచే వారింజాముగ చందాచేసి పెక్కుకథలను చెప్పించుటయేగాక శ్రీయుత తాళ్ళ శంకరయ్యగారివద్దకు (హైదరాబాదు) తీసుకొనివెళ్లి [illegible] కథలు చేయించి నాకోరిక శివచరిత్ర నాచే వ్రాయించుట కొప్పుకొనిరి ఒకరోజాలక్రితము వరకు నా హరికథలను వచ్చుచునేయుండిరి. మతియున్నవారికి మతిపోయినదాయని యడుగుట తమకు ధర్మముగాదు.

దాసుగారితమాషాసంబంధమగు దీర్ఘ వాదోపవాదము లింతటితో నిలుపబడుచున్నవి. ఇకముందు విషయములు సంగ్రహముగానున్న ప్రకటింపబడును. ఒకరు అని పేరుతో వ్రాసినవారిపేరు వి. శ్రీనివాసరావు గారు. అనవసరముగా నీవిషయములింతదీర్ఘముగా పెరుగుటచేత పత్రికలో నితరవార్తలకు తావు తక్కువయ్యెను. కావున యికముందు నుభయపక్షములవారు తమకు అవకాశము ఓపిక యుండిన నితరత్ర తమతమ వాదములు బలపరచుకొనవచ్చును.

గో. ప. సం]

ప్రత్యేకాంధ్ర మహాసభ

బెజవాడలో జూలై ౩౧ తేదిని సమావేశమగును

బెజవాడ జూలై ౨౦:—

ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శులు సుసీర్ల శ్రీ రామనృసింహం పుల్లెల శ్యామసుందరరావు గారిట్లు వ్రాయుచున్నారు.

ఒరిస్సారాష్ట్ర సరిహద్దు సంఘపు వేదికను వినుర్మించుటకుగాను ప్రత్యేకాంధ్రమహాసభ బెజవాడలో జూలై ౩౧ తేదీ ఉదయము శ్రీదుర్గాకళామందిరములో కూడినపుడు శ్రీ బొబ్బిలి రాజాగారు సభా ప్రారంభకులుగను సర్. కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారు అధ్యక్షులుగను యుందురు. సన్మాన సంఘాధ్యక్షులుగ బెజవాడ మునిసిపల్ ఛైయిర్మన్ శ్రీ కొత్తాసుబ్బారావు పంతులుగారేర్పడిరి. ఆంధ్రులందరును సభకు విచ్చేయ ప్రార్థితులు.

బొర్సాదు ౨౫ వ దళ నియంతకు శిక్ష

బొర్సాదు ౨౫ వ దళ నియంతయైన శైలాభాయి దాజిభాయిగారు జూన్ నెల ౨౫ తేదీన అరెస్టయిరి. వీరు వృద్ధులు వీరికి ౩ నెలలు కఠిన శైదు రు ౫౦ జరిమానా విధించిరి.

బీహారు ఒరిస్సా రాష్ట్రములు

114 అరెస్టులు

కాంగ్రెసు వాలంటీర్లు సదాకత్ ఆశ్రమమును పోలీసునుండి తీసుకొనుటకు తిరిగి ప్రయత్నములుచేయగా 43 మంది అరెస్టు చేయబడిరి. ఈ సందర్భమున మొత్తముఅరెస్టులు 114,

గోలకొండ పత్రిక
అంగీరస నామసంII ఆషాఢబII ౬
శనివారము

నవాబ్ సర్ హైద్రీగారి యుపన్యాసము తదనంతర చర్చ

పూజ్యులైన నవాబు సర్ హైదర్ నవాజు జంగ్ బహద్దర్‌గారి నిజాంకాలేజీ యుపన్యాసము "సిల్సిలాలో" మా సమకాలపు పత్రికయగు హైద్రాబాదు బులెటిన్ పత్రికలో హామమీ చరిత్రను గురించి దుమ్ముదుమారము రేగుచున్నది. ఆచర్చను గురించి ముచ్చటించుటకు పూర్వము మేము మా గతపూర్వసంపాదకీయమందు వ్రాసినదానిలోని నొకటి రెండు దోసగులను సవరింప గోరుచున్నాము. రాణా ప్రతాపసింగు పారిపోయినట్లు హామమీగారు వ్రాసిరని వ్రాసితిమి కాని వారు వ్రాసినవాక్యమిది. "ఈ ౨౦ దెబ్బల నూరుమారు (యోధుడు) అందఱికన్న ముందు పడువెత్తువాడుకాకున్నను తప్పకుండా యుద్ధభూమినుండి పరుగెత్తువారిలో నొకడుగా నుండెను." మరియు "విగ్రహారాధనయను దుర్మార్గమందు హిందువులు దగుల్కొనియుండిరి" అను వాక్యమును హామమీగారు మొదలు వ్రాసి తర్వాత యేమనుకొనెనో పాపము దానిపై యొక కాగితము ముక్కను అంటించినారు. ఈ రెండుసవరణల తర్వాత యికఅసలు విషయమునకువత్తము.

బుల్లెటిన్ సంపాదకులీ గ్రంథమును గుఱించి జూలై ౨౦ వ తేదీన ఇట్లభిప్రాయమిచ్చిరి. "రెండవ విద్యామహాసభలో నీ గ్రంథము తీవ్రముగా విమర్శింపరి. ఒకవేళ బహిరంగ సభల కాలక్షేపణములు లేకుండియుండిన యీ రాష్ట్రమందలి ప్రతిహిందూవ్యక్తియు తీవ్రముగా నీ గ్రంథమును ఖండించియుండును. సంఘద్వేష ప్రచారము సాధారణముగా సనహ్యమైనది. అందులో విద్యార్థులకు నిర్బంధముగా చదివించుటకై యేర్పాటుచేసిన గ్రంథములో నిసంఘద్వేష ప్రచారము [illegible] పత్రికకు [illegible] యింకను [illegible], [illegible] కాన [illegible] గ్రంథము [illegible] పాలనములోని [illegible] విషయములన్నింటని జతకూర్చి [illegible] బలభముగా వ్రాయగలుగని [illegible] యొప్పుకొనక తప్పదు. ఇట్టి మసిపూతలచే దేశమునకేమైన లాభమా ఈ గ్రంథము వలన హిందువుల కప్రచారమగుచున్నదని ఉస్మానియా విద్యాపీఠము వారిదృష్టికి తేబడినను యీ హామమీచరిత్రపై నిశ్చైతుక జాయమాన కటాక్షము చూపుచుండుట జూడ మా కాశ్చర్యము కలుగుచున్నది. ఇట్లుచేయుటవలన నెట్టి పండితమ్మన్యుడైనను నదే హిందువులతిట్టి గ్రంథము వ్రాసి లాభముకలదని యూహించుట కిట్టి చర్య యవకాశమిచ్చుచున్నది. ఈ గ్రంథము వెంటనే విద్యాపీఠ పఠనీయ గ్రంథములనుండి తొలగించి పారవేయించవలసినది. సర్ అక్బరుగారును (వీరికి హిందువులపై గల ప్రేమ అందఱికిని బాగా తెలియును.) కూడా అధికారులదృష్టి యీవైపు మరలింతురుగాక."

> దీని భావమేమి తిరుమలేశ
>
> **గష్తీనిషాన్ ౫౩**
>
> మూసనాలల పరిమితి దాటి
>
> నేటికి ౧౫౦ దినములైనది.

ఇది బుల్లెటిన్‌వారి అభిప్రాయము ఇందొక యంశము మాత్రమే అనుమానము. మాకు జ్ఞాపకమున్నంతవరకు ద్వితీయవిద్యా మహాసభలో యీ హామమీ చర్చరాలేదు. బుల్లెటిన్‌వారి సంపాదకీయము చాల తొందరగా నధికారులదృష్టి కెక్కినట్లున్నది. అందుచేతనే ప్రభుత్వ ప్రకటన శాఖాధ్యక్షులగు ఖాదర్ హుసేన్‌గారు ౨౧ జూలై నాడిట్లు బుల్లెటునకు వ్రాసిరి.

"మీ సంపాదకీయమును సర్ అక్బరుగారు చూచినారు. సర్ అక్బరుగారి యుపన్యాసమును హామమీ చరిత్ర బలపరచుచున్నది. ఎట్లన మనరాష్ట్రములో నుండి దేశచరిత్రల నన్నింటిని ప్రాతినిధ్యమైనట్టియు, నిష్పాక్షికమైనట్టియు నొక సంఘముచే విమర్శింపబడి తిరుగా వ్రాయింపవలెను. సర్ అక్బరుగారు స్వయముగా నీ హామమీ చరిత్ర విషయమై తగుచర్చ పుచ్చుకొనుచున్నారు. ఇట్టి విషయములలో ఉపన్యాసములిచ్చుటగాని, పత్రికల కెక్కించుటగాని సరిగాదు సరియగు నధికారుల వద్దికి సరియైన మొఱతో పోవలెను."

దీనిపై బుల్లెటిన్‌వారు పునర్విమర్శనగావించిచినారు. సరియైన మొఱ అనగానేమి? హిందూ విద్యార్థులకు ధైర్యముచాలదు. వారితల్లిదండ్రులకి గొడువబట్టదు. ఇకమిగిలినది, ఉపన్యాస వేదికయు, పత్రికలును. ఇవి యే ప్రతినాగరిత దేశమందు దేశాభివృద్ధికి తోడ్పడునని బుల్లెటిన్‌వారిపై ఏమర్శనతో మేమేకీభవింతుము. పత్రికలును, సభావేదికలును అంగసులభముగా భస్మమని ఊదివేయదగినవిగావు. ఈరెండే ప్రపంచమును నుఱ్ఱూతలూగించుచున్నవి. ఈ రెండే నాగ్రామ్యములను నిలువబెట్టుటకో లేక [illegible]చేయుటకో [illegible] పత్రికలవని చాలా పవిత్రమైనవని. అట్టి పత్రికలలో ప్రజలకష్టసుఖములను చెప్పుకొనుటయో అధికారుల నిందాప్రశంసలు చేయుటయో శాసనముల ప్రచారము చేయుటయో ప్రపంచస్థితులను, మార్పులను తెలిపి జనుల వృద్ధికి తోడ్పడుటయో జరుగుచుండును. మహాపురుషుల మహావాక్యములను నాలుగుదిక్కులకు వ్యాపింపజేయుటకు పత్రికయొక్కటే ఆధారము. అంతయేల? మనరాష్ట్రమందలి మహాపురుషులలో నగ్రగణ్యులగు సర్ హైదరీగారి నిజాంకాలేజి యుపన్యాసము హిందూస్థానమంతటను నిండుమించు అన్ని పత్రికలలో ప్రఖ్యాతిగాంచుటకు పత్రికలేకదా కారణము.

మొత్తముపై రేడియోట్లున్నను మాకొక్క వార్త విని సంతోషమైనది. హామమీ చరిత్రను విమర్శించి మార్పు చేయింతురనుమాట. కాని మాయభిప్రాయము గొంతగమనింపదగినది. ఆ సమానభావము చూపుచరిత్రే పఠన యోగ్యము కాదు. దానిలోని లోపముల తీసివేయించి యీ మిగత అతుకుల చరిత్రను బాలురకు చదివించుటకన్న క్రొత్తది వ్రాయించుటయే మేలు. సర్ హైదరీగారి నిష్పాక్షిక బుద్ధిని మేము చాల ప్రశంసించుచున్నాము. అనతి శీఘ్రకాలములో మన విద్యార్థులు నిష్పాక్షికహిందూదేశ చరిత్రను ఉర్దూలోను తెనుగులోను చదువగలరనినమ్ముచున్నాము. తెనుగులో అనుట యెందుకనగా నిదివరలో వరంగల్ ట్రేయినింగిస్కూలు హెడ్మాస్టరుగారు వ్రాసిన గ్రంథము తీసివేసి యిటీవల తెనుగులో హామమీ చరిత్రయొక్క తర్జుమాయే బాలురకు చదివించుచున్నారని వినుచున్నాము.

స్థానికవార్తలు

వనపర్తి సంస్థానము కేసు

౨౦ జూలైనాడు వనపర్తి సంస్థానము కేసులో ఉభయపక్షములనుండి "తజ్వీజుసానీ" దరఖాస్తులు బాబెహుకుమతులో నీయబడియుండెను. సర్. సప్రూగారు రాజ-కృష్ణదేవరావుగారి కుమారుల పక్షమునను ఆర్. యస్. నాయుడుగారు రాజా రామదేవరావు బహద్దరుగారి పక్షమునను వాదించిరి. ఉభయుల వాద సారాంశము ముందుసంచికలో ప్రకటింపబడును.

సర్. వజీర్ హాసన్

వీరు ౧౭ వ తేది బొంబాయికు వాపసువెళ్లిరి.

సర్. సప్రూగారు

రాపురంభా సంస్థానము కేసులో వాదింపనున్న సప్రూగారు ఎదటిపక్షమున జయకరుగారు రానందున విచారణను నిలుపుదల చేసి మరొక తారీఖు నిర్ణయించినందున వెడలిపోయిరి.

౧౦౦౦ రూ. ల చందా

శ్రీ ఘనత నిజాంప్రభువుగారు బొంబాయి పోలీసు నిధికి ౧౦౦౦ రూ॥ చందా యిచ్చినారు.

వి. వి. గిరిగారు

నేడు సాయంకాలము ౫౦ పెద్దహాలు సికింద్రాబాదులో ౬॥ గంటలకు రైల్వే యూనియను పక్షమున నుపన్యసింతురు.

సర్. సి. పి. గారు

సర్. సి. పి. రామస్వామి అయ్యర్‌గారు మన హైకోర్టులో నింతలో నొక కేసులో వాదించుటకు రానున్నారని వినుచున్నాము (వీరికి ఉర్దూ తెలియదు).

తిలకు వర్ధంతి

దీనిని జరుపుటకు కొత్వాలుగారి యనుజ్ఞకై దరఖాస్తు యిచ్చిరనియు నందుపై, అధ్యక్షులెవరు, ఉపన్యాసకు లెవరు, ఏమి మాట్లాడుదురు రాజకీయములు మాట్లాడమని జమానతు యిత్తురా అని విచారించినారని తెలియుచున్నది.

[illegible]గారి తమాషాలోని తంతు

[illegible] తేదీ గోలకొండపత్రికలో, [illegible] యనువ్యాసము (ఒకరు) గారు ప్రకటించియుండిరి దానికడపటి యంశమును బ్బరాజునకు [illegible] గా మూలనున్న నన్ను మురంగిలిబడ వేచిరి. పేరెయ్ మా అడుసువంటిది. దానిని త్రొక్కనేల కాలుగడుగనేల యని వెనుకంజ వేయుట. అయినను. (ఒకరు) గారిదెబ్బ యమోఘమైనది ఎదుర్కొననిగాని వీలుపడదు అయినను యథార్థమునకు భయమేమి!

సాపము రాజమహేంద్రవరమునుండి కౌమ్మారిబాల బ్రహ్మానందము గారు పూర్వము వచ్చినపుడు నేనువారితో సంభాషించితిని. అంతదాసుగారు తనస్వీయ వృత్తాంతము ను చాలవరకు వెలువరించిరి

వారికియూర నెక్కువగా పరిచితులు లేరన్నియు, ఏ దైవసహాయము చేయించిన వచ్చెదననియు; దాసుగారు వినయతతో జెప్పకొనిరి

..అంత నేంతని వినయసంపదకు ముదమంది, నాస్నేహితులను ప్రోత్సహించి కొంతధనమునుగూర్చి హరిదాసు గారిచే గొన్ని హరికథల జెప్పించి ధనమిప్పించితిని. నేనును నాశక్తికి దగినటుల ద్రవ్యవాక్సహాయముల జేసి దాసుగారి కొక చిన్న మెడలును బహుమలగా నొప్పించితిని అంతియేగాక, యోగ్యతాపత్రమను పేర హరిదాసు పురోభివృద్ధిని, పేరు వ్యాపకము నుద్దేశించి, హరిదాసుపైన జెప్పుకొన్నన ప్రకారమునను, వారిహరికథా కథనమును గురించి నాకుగలిగిన యభిప్రాయమునకు వాత్సల్యముచే మరికొంత ద్విగుణముగను నైమపద్యములను వ్రాసి సభలో జదివి, వాటినే గొంత ప్రతులుగా నచ్చువేయించి ప్రజలకు బంచిపెట్టి, వారి కాయోగ్యతాపత్రపటము నొకదానిని బహూకరించి, మహాభక్తవిజయమను నొక మహాగ్రంథముంగూడ నిచ్చినాను వారియందలిగల వాత్సల్యమును, ఆంధ్రధురంధరుడాయని యభిమానమును చూపుటయేగాక, వెంబడించుకొని, పలువోటులలోని నామిత్రులయొద్దకు గొంపోయి, హరికథలజేయించి, ఇంకను శ్రీయుత చి॥ కొసుల స్వామిగారి నాశ్రయించి వారియనుగ్రహమున శ్రీ శివభక్త చి॥ తాళ్ల శంకరయ్యగారి యొద్దకు స్వయముగ దాసు సత్యనారాయణగార్లను వెంబడించుకొని పైషాబాదునకుబోయి యాక్రొత్తవారలకు, మా చి॥ శంకరయ్యగారి పరిచయము గలిగించి వారిచే హరిదాసు జన్మాంకథిగా మరువజాలని ద్రవ్యవస్త్రభూషణాది సహాయముల జేయించితిని ఇదియంతయు నేనిట్లు వెలువరించుకొనుటవలన చదువరులు నాయాత్మప్రశంసనుగుణించి నాపై దోసమెంతురు అయినను ఇప్పటికొన్ని కొన్ని కారణాంతరములచే నేనిట్లు జెప్పకొనక దప్పదయ్యెను ఏదియైనను గారణములేని కార్యముండదుగదా?

ముఖ్యముగ పరోపకారము జేయుట మానవ ధర్మము ..హరిదాసు మెడల్సులనుజూచి'' భ్రమించలేను అప్పటిదాసు గారి హస్తమున నలంకరింపబడి యుండిన ఘంటాకంకణమును మాత్రము జూచి. అట్టి బహుమతులచే ఘనులను పండితులు బహూకరింపబడుదురు గనుక దాసుగారిని [illegible] నిశ్చయించితిని. వారు తెలివితేటలులేని వారని యెట్లు నమ్మియుండెదను రామాయణమును గద్య పద్య [illegible] ది యంగములతో హరికథా రూపమున సంపూర్ణముగ తానే వ్రాసెనని దాసుగారే చెప్పకొనుచుండ, స్వల్పవిద్యయు లేనివాడని భావించుటెట్లు? [illegible] సత్యము లేయని నమ్మితిని. అగునా? కాదా? [illegible] బాగుగా పరీక్షించి [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] గారు చక్కగా [illegible] లోచించవలసినది

[illegible] నిలుకడమీదగదా తేలునని [illegible] పండితులనియు సత్కవులనియును కవిరాజులచే నెక్కువగ నెన్నబడు శిష్యులనియు, గౌరవార్హులనియు నూహించియే కులగోత్రముల బాటింపక గుణమే కావలసినదని దాసుగారిని పుష్పహారాలంకృతుని జేసి, నాయోపినంత [illegible] వారికుటుంబమునకు నూతన వస్త్రములనొసంగి. కి॥ శ్రీ॥ కృ॥ శాస్త్రిగారి యందలి నాభక్తిని, అట్టివారి శిష్యులయందలి నావాత్సల్యమును జూపి యాదరించితిని, కనుకనే, .కవిరాజులు గణుతింపరాము కథ [illegible] వ్యంబుగా వ్రాసి'' [illegible], కవిరాజులగు శాస్త్రిగారిచే [illegible] హరికథా గ్రంథములు పరిశోధింపబడి యుండుటయేగాక, వారిచేత నే,, బాలకవితా సరస్వతి'' యనియుంగూడ నీదాసు గారు [illegible] [illegible], దాసుగారివలన నే వినియుండుటచేత

,,బాలకవితా సరస్వతి'' యనియును, "వీరికిచ్చిన యోగ్యతాపత్రమునందు వీరిని సంబోధించి వ్రాసియుంటిని కావున నతివప్పి యొద్దియు వ్రాయలేను. అట్లు చేయుమరేని. ,,తభిననాగకులను నమ్మరాదు'' గనుక,

> శ్లో॥ నిఘర్షణ, చ్ఛేదన, తప, తాడనై
> ర్యథాచతుర్భిః కనకమ్పరీక్ష్యతే
> తథాచతుర్భిః పురుషమ్పరీక్ష్యతామ్
> కులేన, శీలేన, గుణేన, కర్మణా,,''

అని శాస్త్రోపదేశము గలిగియున్నను,శ్రీ॥ కృ॥ శాస్త్రిగారి నామశ్రవణ మాత్రమున, అంత వారిశిష్యు లెంతవారో యని, పై ధర్మసూత్రముల నేమాత్రమును లక్ష్యము చేయలేను అయినను నేజేసినది యుపకార భావమునే! కనుక పై నవివరింపబడిన కారణములచే నేను [illegible] తేదీని దాసుగారికి పద్యములవ్రాసి ప్రశంసించియుంటిని. అంతియేగాక, నా ప్రశంసా రత్నములలో,-కడపటి పద్యరత్నమునందు.

,,కౌమ్మారి వంశతిలక తేమ్మానసద్యశము నెపుడు దేవుఁడు మెచ్చన్'' అని తపపరువుతో బాటు, యోగ్యతాపత్రమునిచ్చిన నాపరువును సహితము దేవుఁడు మెచ్చునట్లు జాగరూకతతో గాపాడు కొనుచుండుమని దాసుగారిని హెచ్చరించియే యుంటిని. దానికి దగిన బాధ్యత వారిదై యుండగా, ,,ఇనుమునుగుణించి యగ్నికి సమ్మెటపెట్టి''నునట్లు, దాసుగారు కించిజ్ఞుడుగను, అల్పుడుగను లోకమున వార్తాపత్రికలో నెన్నబడుటయేగాక, ,సుబ్బరాజుగారు సహితము వారికిదోడుగ నపోవుట మొదలగు ఘనమైన బిరుదముల నితరులచే నార్జించినందులకు చింతిలుటకువారు, యీయనుభవ పాఠలాభమును గలిగించిన, కౌమ్మారి బాలబ్రహ్మనంద దాసుగారికిని, వారి యంతరంగమిత్రులును, అనిమిత్తక లహ ప్రేరేపకులగు అనుమకొండ సత్యనారాయణగారికిని, సుబ్బరాజు కృతజ్ఞతను దెలుపుచున్నాఁడు.

విచారించి చూడగా

> శా॥ ,,ఇతన్నే హరిదాసునంచు,కృణనొం[illegible]వర్ణించియుఁ
> తైతక్కం చొకబల్లపైనెగిరి, చం। దాసొమ్ములందాల్చి,నీ
> హైతే మాడగవచ్చు వేశ్యలను, వీ। లొభుక్తి కంచేగు, ని
> ర్భీతుల్, త్రాగుడుకొంద్రు, దొంగలగువా। [illegible] దినికర్తా
> త్ముల[illegible]''

అని మనదాసుగారు వ్రాసి ప్రకటించుకొనిన ,,హరికథా విధానము'' అను చిన్నపొత్తము నందలి పద్యము యెన్నిలక్షల వరహాల విలువజేయునో, ఖరీదు గట్టుటకని చదువరులకు విన్నవించుచున్నాను దాసుగారెంతి యనుభవమున వ్రాసికొనాని మొత్తమునుమీద గొప్ప యనుభవ పాఠము ఆకాలము సర్వాంశలుగా మార్పుశక్తి యీ పద్యమునందు గలదని యనుభవముపై బోధపడుచున్నది

ఏదియెట్లున్నను పాపము మన దాసుగారికింత స్వల్పకాలములో నిట్టి యపకీర్తి వాటిల్లినందులకు మిగుల చింతించుచున్నాను అయినను ధైర్యము గలవాడు కావున నింతమాత్రమునకే ధైర్యము చెడగొట్టుకొన వద్దనియును తన పాండిత్య బలమును కవితా సామర్థ్యమును, వ్యాకరణ చతురతనుజూపి యెదుర్కొనువారికెల్ల దెలివిగలిగిన సమాధానముల నిచ్చుచు ఇంతవరకు సంపాదించిన పేరును సార్థకపరచుకొనగలరని నమ్ముచున్నాను సత్యనారాయణగారిపక్షపాతము [illegible] దాసుగారినగుణించి నాగౌరవమునుబాటింపక కొన్ని రుజువుచేయలేని యాకారణమన్న వార్తల గల్పించి చివరకు నాకు [illegible] పేరును. నాపుజేసినమేలును మరువజాలను

ఆహా! యేమి! నాకొకేమహిమ! [illegible] దానికేమియూ గహా మో! [illegible] [illegible] నాకేనియు [illegible] గాఁడు [illegible] నేను 17-5-1931 తేదీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దాసుగారి [illegible] పెట్టుకొనువారు నిజమే (ఒకరు) గారికి బాగుగా తెలియునట్లు తోచుచున్నది ఇంకను ఆప్రతులు బజారులవెంటనాడా [illegible] చాచారము సాగించుచున్నవి పూర్వము యిచ్చిన వానిపేరేగదా దానిలో నున్నది! వారినెవరంటరు! లోపలిరహస్య మెవనికి తెలియును? మొత్తముమీద, వారిపేరును వారే పెద్దజేసికొనిరి వృద్ధిలోనికి వచ్చునని తలచుచున్నారేమో? మంచిదిసి.

,,7 కగ,, గారెవరో యొక్కసారి తెరలోనుండి బయటపడిన బాగుండును ఇట్లుక్రమముగ చాటునుండి, గ్రంథమును వదెఫుటకంటె ధైర్యముండిన పేరు తెలుపుకొని, దాసుగారివ్రాతలయందుగాని, మాటలయందుగాని యంత ,,అబ్బయనాయుడు, వెంకయ్య వ్యాకరణముల జదివినబాలురకుగా'' సహించజాలని దోషము లుండిన, నొకపండితసభ గావించి దాసుగారి నక్కసెకావ్యనిచ్చి, తప్పులను ద ప్పులనొప్పించి యొప్పులను సంతసించి, యీవివాదమును వారించుకొందురుగాక! ఇదియొక రితిగానొకరు బైటబెట్టుకొనుటయేగాని వేరుకాదు. యజ్ఞముచేసి అంకు దెలుపుకొనుటయగును.

వార్తా పత్రికలలో నదరాచెదరులు లేక తెలిసియు, తెలియని, వెత్తిమొత్తి కవితాప్రగల్భముల గొట్టుకొనుచు, ఉన్మాద చైత్య మెచ్చినట్లు తప్పుడు వ్యాకరణ సిద్ధాంతముల జేయ సాహసించుట హాస్యాస్పదము. తెలియున్నవారు తెలియనటులుండక, చావుతెలివి జూపిన పరిహసింపబడకతప్పదు సలక్షణమైనవ్యాసములే సన్మానింపబడునుగాని యవలక్షణమైనవి యేడ్చినటులుండును; అవమానింపబడును (ఒకరు) గారింతటితో బుద్ధిగలిగి నిష్కారణ దూషణములను మానుదురుగాక!

ఇట్లు
ఓ. సుబ్బరాజు.

బాలికల ఉన్నతపాఠశాల

వక్తృత్వము, సాహిత్యజ్ఞానమును అభివృద్ధి పరుచుకొనుటయేగాక సాంఘిక, వ్యాయామాది పరిశ్రమలయందుగూడ కృషిసలుపు నుద్దేశ్యముతో పాఠశాలయందు బాలికల సమాజము యొకటేర్పడినది. దీనికి శ్రీమతి విమలాదేవి (కన్య) కార్యదర్శినిగను, శ్రీమతి కనకవల్లి అమ్మాళ్ గారు అధ్యక్షులుగను, శ్రీమతి ఇందిరాదేవి కోశాధిపురాలిగను, శ్రీమతులు మాడపాటి మాణిక్యమ్మ, వేంకటరమణమ్మగార్లు కార్యనిర్వాహక సభాసదురాండ్రుగను నియోజితులైరి. గత ఆదివారమునాడు సాయంకాలమైదుగంటలకు పాఠశాల మందిరమున మొట్టమొదటిసభ శ్రీమతి కనకవల్లి అమ్మాళ్ గారి అధ్యక్షత క్రింద సమావేశమయ్యెను. నాటి సభకు శ్రీమతులు నడింపల్లి సుందరమ్మ, జానకమ్మాళ్, జానకమ్మగార్లును తదితర స్త్రీలును విచ్చేసి బాలికలను ప్రోత్సహించిరి. శ్రీమతులు ప్రేమలత, స్నేహలత, సరస్వతీదేవి అను మువ్వురు బాలిక లారంభమున భారతమాత స్తుతి సల్పిరి. శ్రీమతి డి. కమలావతిగారు అధ్యక్షురాలి ఎన్నిక విషయమును ఉపపాదించిరి. శ్రీమతి శ్యామలాదేవిగారు దీనిని బలపరచిరి. అధ్యక్షురాలు నాటి విషయమును సభోద్దేశ్యమును వివరించి ముఖ్యోపన్యాసకురాలను శ్రీమతి వెంకటరమణమ్మగారిని సతీధర్మములగు గురించి ఉపన్యసించగోరిరి. శ్రీమతి వెంకటరమణమ్మగారు సతీ ధర్మములను గురించి చక్కగా నుపన్యసించుచు దేశము,సంఘము విషయమున స్త్రీచేయవలసిన ధర్మములను వివరించిరి.

[illegible] శ్రీమతులు [illegible] స్వతి దేవి, [illegible] లత గార్లు [illegible] అభిప్రాయములను వెల్లడించిరి. ఈ విషయమును [illegible] శ్రీయుత నారాయణరావుగారు (ప్రధానోపాధ్యాయులు) ప్రబోధకరమైన ఉపన్యాసము గావించుచు త్యాగబుద్ధి, పరోపకారిత్వము, ప్రజాసేవయున్నగు విషయములను చర్చించిరి. పిదప శ్రీమతి వెంకటరమణమ్మగారు విద్యతోబాటు వినయము అవసరమనియు, బాల్యవివాహాది సంకటములవలన వైజ్ఞానికాది అభివృద్ధి కాటంకము కలుగుచున్నదని నివేదించిరి. అధ్యక్షురాలు నాటి ఉపన్యాసములను క్రోడీకరించుచు చక్కని విమర్శన గావించిరి. కార్యదర్శినిగారి కృతజ్ఞతా సూచనానంతరము సభముగిసెను.

ములవల్ల దేశమునకు గొప్పలాభము కలుగునని నమ్మకముగలవారిలో నే నొకడను. వంగరాష్ట్రము న దాదాపు కోటి రూప్యములు మూలధనముతో పనిచేయుచున్న వివిధపరిశ్రమలతో నాకుసంబంధమున్నది. 1921 సంవత్సరమున రాటమునుగురించి నేను ప్రథమమున వినగానే రాటము అనాగరికకాలపు చిహ్నమని నేను తలచితిని కాని సోదరులారా! నేను నా అభిప్రాయమును త్వరలో మార్చుకొంటిని. 1922, 1924 సంవత్సరములయందు వంగరాష్ట్రమునందలి ఖుల్నా జిల్లాలో వరదలవల్ల ప్రజలు గొప్పచిక్కులకు పాలైరి. క్షామము ఏర్పడినది. నేను క్షామనివారణ ప్రయత్నములు జరుపుచుంటిని. స్వానుభవమువల్ల రాటపు విలువను నేనప్పుడు గ్రహించితిని. లక్షలకొలది ప్రజలు తిండిలేక మలమల మాడుచుండిరి. రాటముపై వీరు నూలువడకిన ఒక్కొక్కరు దినమునకు అర్ధణా సంపాదించుకొని నేరు బియ్యముతో పొట్టనిండించుకొని యుండెడివారని నేను తలచితిని.

దినాజపూరు జిల్లాలో గౌరవస్థులగు స్త్రీలు ప్రతిదినము కొంతకాలము నూలువడకి అందువల్ల కలుగు ఆదాయమును తమ స్వంత ఖర్చులకై ఉపయోగించుచున్నారు. పెద్ద పరిశ్రమాలయములవల్ల లాభముకలుగునను విశ్వాసమునాకున్నది. మన ఎదుటనున్న కాకితపు యంత్రాలయము దేశమునకు లాభకరమైనదని నా అభిప్రాయము. కాకితము, అగ్గిద్రావకము మున్నగువాటిని చేతితో తయారుచేయుటకు యంత్రములు అవసరము. బెంగాలు కెమికలు ఫార్మాస్యూటికలు వర్క్సువారు 4 1/2 లక్షల రూప్యములు వ్యయమొనర్చి అగ్నిద్రావకము తయారుచేయుటకు ఇటీవలనే ఒక యంత్రమును కొనియున్నారు. కాని ఈ వాదములెందు రాటము విషయమున అనువర్తింపదు.

నిరుద్యోగమును తొలగించుటకు

సాధనము

కాకితము అగ్ని ద్రావకము తయారుచేయుట వేరు విషయము గుడ్డలు తయారుచేయుట వేరువిషయము. భారతదేశమునందు ప్రతి మనుజుడును ఉపయోగింపతగిన యంత్రము రాటము. గొప్పనగరములందు మనమొక వింతదృశ్యమును చూచున్నాము. ఒకవైపున మోటారు లారీలు, మరియొకవైపున ఎద్దుబండ్లు సరకులను తీసికొని పోవుచున్నవి. వీటితోపాటు మనుష్యులు నెత్తిపై సరకులను వేసికొని బండ్లను లాగుకొని పోవుచున్నారు. ఈ విధమున మోటారు లారీలకు, ఎద్దుబండ్లకు మనుష్యులకు పోటీయున్నది. ఇందులకు కారణము దేశమునందలి దరిద్రమే. భారత ప్రజలు పరమదరిద్రులు దినమునకు నాలుగుఅణాలు కూలి సంపాదించిన అదృష్టమని తలచెదను హిందూదేశమునందు వ్రాయబడిన వాక్యము మీకందరికి తెలిసియున్నదని తలచెదను. "భారతదేశమునందలి 32 కోట్లమంది ప్రజలలో 8 వ వంతు ప్రజలు రాటముపై నూలుతీసి దినమునకు అర్ధణా సంపాదించినచో దేశపు ఆదాయము సంవత్సరమునకు 45 కోట్లు అధికము కాగలదు" భారతీయులిట్లొనర్చిన దేశ దారిద్ర్యము చాలవరకు అంతరించును. కాని మనము పోవుచున్నాము. రాటముపై పనిచేయుటకు పట్టువంగుటలేదు. నామట్టుకు నేను ఎన్ని పనులున్నను దినమునకు కనీసము అరగంటయైనను రాటముపై నూలుతీయనిచో ఆ దినము దుర్దినముగా భావించెదను.

"యంత్రములతో కూడిన నాగరికతవలన కలుగు దుష్ఫలితములు"

ఇంగ్లండు అమెరికా దేశములందలి అర్థికవేత్తలు గాంధిమహాత్ముని ఆర్థిక సిద్ధాంతములను క్రమముగా అంగీకరించుచున్నారు. రాటపు విలువగురించి నేను ప్రకటించిన సిద్ధాంతములను ఆక్షేపించుట కెవరును సాహసింపరని నేను తలచుచున్నాను. నే[redacted]భినవనాగకతను గురించి నేను వ్రాసిన[redacted]థమున ఈ విషయములన్నియు వివరించుచున్నాను. ఆర్థికదుస్థితిని తొలగించుట ఉత్పత్తిని తగ్గించుట అవసరమని ఆర్థికశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. కాని ఉత్పత్తి తగ్గిన నిరుద్యోగుల సంఖ్య అధికమగును, లేదా యంత్రాలయముల వ్యాప్తివల్ల నిరుద్యోగుల సంఖ్య అధికమైనదను విషయమును గుర్తెరుగవలెను. విద్యుచ్ఛక్తితో పనిచేయుపని10 మంది చేయగలపనిని చేయుచున్నది. ఒక సిగరేటు యంత్రమున నిమిషమునకు 12 వేల సిగరెట్లు తయారగుచున్నవి. ఈ యంత్రమున పనిచేయుటకు ముగ్గురు మనుష్యులున్న చాలును. ఈ విధమున యంత్రముల వ్యాప్తివల్ల నురుద్యోగసమస్య తీవ్రత అధికమైనది. నేతపరిశ్రమయందు లంకాషైరునకు సాటియగు నగరము మరియొకటిలేదని ఆంగ్లేయులు కొంతకాలము క్రిందట గర్వముతో చెప్పుచుండెడివారు. ఇప్పుడు బొంబాయి అహమదాబాదు మున్నగు నగరములందలి మిల్లులు లంకాషైరు మిల్లులతో సమానముగ పోటీ చేయుచున్నది. కొన్ని సంవత్సరముల క్రిందట బొంబాయి మిల్లులలో తయారగు గుడ్డలు అధికముగా జపానుకు పంపబడుచుండెను. ఇప్పుడు జపానువారు తమ దేశమున మిల్లులను స్థాపించి బొంబాయి నగరమునకే తమ గుడ్డలను పంపుచున్నారు. అమెరికా దేశమున భూమిదున్నుట, విత్తనములు నాటుట, కోయుట మున్నగు పనులుకూడ యంత్రసహాయమువల్లనే చేయబడుచున్నవి. ఈ విధమున క్రమముగ యంత్రములు అనేకులకు కొలది ఉద్యోగములు లేని వారి సంఖ్యఅధికమై పోయినది.

"ప్రభుత్వములు నిరుద్యోగసమస్యలను పరిష్కరింప గలవా" అను పేరుతో సర్ నార్మను ఏంజిలుగారొక గ్రంథమును ప్రకటించిరి. పూర్వము 4 ఎకరముల భూమి 13 బస్తాలతో కూడిన కుటుంబమును పోషించుచుండెను. పాడిపంట సమృద్ధిగనుండెను. ఇప్పుడు 1000 ఎకరములు గల అమెరికా వ్యవసాయదారుడు చిక్కుల ననుభవించుచున్నాడు. వ్యవసాయమునందును పరిశ్రమలయందును ఉత్పత్తి అధికమగుటవల్ల ఎన్నియో ఇబ్బందులు ఏర్పడుచున్నవి. ధరలు తగ్గుచుండుటచే పాశ్చాత్యదేశములందు వేలకొలది టన్నుల గోధుమలు వేలకొలది బస్తాల ప్రత్తి ధ్వంసము చేయబడినవి. భారతదేశమున బియ్యపు మరలు స్థాపింపబడుటచే వడ్లుదంచి జీవితము గడుపుకొనుచున్న లక్షలకొలది స్త్రీలకు వృత్తి లేకున్నది.

ఖద్దరు సందేశము

బైఇండియను ప్రచారముతోపాటు మనదేశమున సరకులను తయారుచేయుటకై కూడ ప్రయత్నించుట సలుపుచుండవలెను. చిన్న ... సండి నామన్నాదేశ అభిమానము అధికముగ నున్నది. స్వదేశీ పరిశ్రమలకొరకే నేను నాకాలము నంతయు వినియోగ మొనర్చుచున్నాను. స్వదేశీప్రచారము మిగుల లాభకరమైనది. కాని ప్రచారముతో నిర్మాణకార్యక్రమము అనగా పరిశ్రమలవ్యాప్తి అధికముకావలెను. భారతదేశమునందలి అన్నిపరిశ్రమలయందును కలసి పనిచేయు కార్మికులసంఖ్య 15 లక్షలు. ఇంక గ్రామీణగత 31 కోటి ప్రజలకు వృత్తిఏదియని ప్రశ్నించుచున్నాను, కావున వీరందరకు వృత్తినొసగునది రాటమేయనియు రాటముతప్ప వేరుసాధనము లేదనియు నేను గట్టిగ చెప్పుచున్నాను. కావున రాటపుపరిశ్రమను వృద్ధిచేయ వలయుననియు అందులకు మీరందరు ఖద్దరే ధరింపవలయుననియు కోరుచున్నాను.

పంజాబు గవర్నరుపదవికి భారతీయుని నియమించుట

ఆనరబులు ఖానుబహాదరు కెప్టను సర్దారు సికందరు హయతుఖానుగారు నియమింపబడుట

ఇపుడు పంజాబు గవర్నరుగా నున్న సర్ జియోఫరీడిమారిటు మొరెన్సీగారికి ౧౯-2-3౯ నుండి రెండు నెలలు సెలవియ్యబడెను. వీరిస్థానమున ఆనవరబులు ఖానుబహాదరు కెప్టను సర్దారు హయతు ఖానుగారు గవర్నరుగా నియమింపబడిరి. రేపు మధ్యాహ్నము బార్నెను కోర్టులో లాహోరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి యెదుట అక్టింగు గవర్నరుఖానుగారు ప్రమాణము చేసెదరు." అని దొరతనమువారు ప్రకటించిరి.

శ్రీయుత బాబు రాజారావుగారి విడుదల

అఖిలభారత కాంగ్రెసుసంఘ కార్యదర్శి

అఖిలభారత కాంగ్రెసుసంఘ కార్యదర్శియగు శ్రీయుత బాబురాజారావుగారిని శ్రీయుత వినోదాభావేగారిని యీనెల ౧౪ వ తేదిని ధూలియా చెరసాలనుండి విడుదలచేసిరి.

శ్రీయుత కృపాలినీ గారికి శిక్ష

౬ నెలలు కఠినశిక్ష (ఏ) క్లాసు

సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులలో నొకరగు ప్రొఫెసరు జె. ఎన్. కృపాలినీగారు యిటీవల కాశీనుండి అక్బరుపూరుకు వెళ్లుటకు రైలుస్టేషనుకు రాగానే అరెస్టుచేసిరి. కృపాలనీగారికి ఆరునెలలు కఠిన శిక్ష వేయబడెను. (ఏ) క్లాసు యివ్వబడెను.

ఏడు సంవత్సరముల బాలిక ప్రసవించుట

ఢిల్లీ విక్టోరియా జనానా ఆస్పత్రిలో ౭ సంవత్సరముల బాలిక ప్రసవించినటుల తెలియుచున్నది. ఈ బాలిక ౧౯౩౨ సంవత్సరములో జనించెనని పురపాలక సంఘమువారి జనన లెక్కలు తెలుపుచున్నవట. ఈ బాలిక యుక్తవయస్కురాలు కానేలేదట. ఎక్సురేపరీక్షకూడ చేయబడెను. యుక్తవయసు రాలేదనే నిర్ణయించిరట.

స్త్రీలకు తొమ్మిదినెలలు నిండిన పిదప పుట్టు శిశువువలెనే ఈ బాలిక కన్న శిశువుగూడ నుండెనట. శిశువు బయటపడుమార్గము ఏర్పడనందున పొట్టచీల్చి శిశువును తీసిరి.

R.G. No. 45

Reg No. M. 2185

... by G. Ramakrishna Reddy at the Golconda power Press, Hyderabad ... Edited by E. Balakrishna Reddy